

# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 15, ఏప్రిల్ 2025

6 పేజీలు




# టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

**గోవులకు తల్లిలా భావిస్తున్నాం**

**గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదు**

**విజిలెన్స్ నివేదికలో కాలం చెల్లిన మందులు, పురుగులు పడ్డ దాణా ఇచ్చినట్లు రికార్డులలో నమోదు**

**గతంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి**

**గతంలో అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో కల్తీ నెయ్యి వాడినట్లు నివేదికలు చెబుతున్నాయి**

**టీటీడీ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మెన్ బి. కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవి**

**గోవుల సహజ మరణాలు రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదు.**

**మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు గోశాలలో చాలా అక్రమాలు జరిగాయి**

**ముఖ్యమంత్రి నారా ఆదేశాల మేరకు ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నాం: టిటిడి ఈవో జె. శ్యామలరావు.**






తిరుపతి(టీటీడీ),ఏప్రిల్14,మనం న్యూస్: టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోందన్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు, పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు.

టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆ ం గో ఎ ్ ణ ల న ు నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో (మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు తిరుపతిలోని ఎస్వీ డెయిరీ ఫామ్‌లో) టిటిడి విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు మరియు గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గోవులు ప్రతి నెల సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు బి. కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. బి. కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టిటిడి గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టిటిడిని , ఇపుడు

6లో



## అంబేద్కర్ కు జిల్లా ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల నివాళులు

తిరుపతి ఏప్రిల్ 14 మనం న్యూస్. : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, కుమారమ్మ , టిడిపి రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి , టిడిపి మాజీ ఎమ్మెల్యే పరస రత్నం , పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొనే జ్యోతి ప్రజ్జాలను అంబేద్కర్ జయంతో చూద కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు ప్రసంగించారు .

## ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా పాటూరి అక్షయ

**విద్యా రంగానికే రారాజు శ్రీ నారాయణ విద్యా సంస్థలు**

**సక్సెస్ అంటే గమ్యం కాదు, అదొక జర్నీ మాత్రమే అంటూ వ్యక్తం చేసిన పాటూరి అక్షయ**

**రాష్ట్ర నలుదిశల నుంచి వెల్లువెత్తిన అభినందనలు**



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 14 మనం న్యూస్: 2024-2025 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ 13న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూనియర్ బైపిసి విద్యార్థి పాటూరి అక్షయ 436,/440 మార్కులు తో స్టేట్ టాప్ ర్యాంకర్ గా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో శ్రీ నారాయణ విద్యాసంస్థలే తమ హావను కొనసాగించాయి. చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు గ్రామం, శాంతినగర్ కు చెందిన పాటూరి అక్షయ 436 మార్కులతో ఉమ్మడి తిరుపతి,చిత్తూరు జిల్లాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించడం తమకెంతో ఆనందంగా ఉందని విద్యార్థి తల్లిదండ్రులు పాటూరి హరి, కల్పనలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు అక్షయకు తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకర్ పాటూరి అక్షయ మాట్లాడుతూ శ్రీ నారాయణ మెడికల్ అకాడమీ అధ్యాపకులు తమకు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను బోధించడం వల్లనే ఇంతటి స్థానాన్ని సంపాదించగలిగానని అన్నారు. విద్యార్థుల పట్ల అధ్యాపకులు చూపుతున్న అంకితభావమే తమ లక్ష్య సాధనకు దోహద పడిందన్నారు. నా దృష్టిలో సక్సెస్ అంటే ఒక గమ్యం కాదు,అదొక ప్రయాణం మాత్రమేనని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. భాకరాపేట శ్రీ సాయిరాం హైస్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పాటూరి అక్షయ 436 మార్కులతో స్టేట్ లోనే టాప్ ర్యాంకర్ గా నిలవడం తమకెంతో ఆనందం అన్నారు. సైన్స్ పట్ల ఆమెకున్న మక్కువ ఎక్కువ అన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని కోరుతూ పాటూరి అక్షయను ప్రసంశించారు. శ్రీ నారాయణ విద్యా సంస్థ అధ్యాపకులు యాజమాన్యం శ్రీ సాయిరాం పాఠశాల యాజమాన్యం,బంధు మిత్రులు రాష్ట్ర నలు దిశలు నుంచి అభిమానులు తమ అభినందనలు తెలిపారు.

---

### డా. బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, బడుగు బలహీనర్గాల

# ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, భావితరాల దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత

**మన రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉంది: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ %డ% ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు**





తిరుపతిటౌన్, ఏప్రిల్14,మనం న్యూస్: డా. బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, భావితరాల దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత అని, మన రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు పలువురు వక్తలు పేర్కొన్నారు.

సోమవారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, డివిఎంసి సభ్యులు, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేడు డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించు కుంటున్నామని, శుభాకాంక్షలు తెలిపారు. డా. బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో తాను కూడా ఇన్జినీర్ అయ్యానని అన్నారు. అంబేద్కర్ విద్యతోనే మంచి మార్పు సాకారం చేయొచ్చు అని నమ్మిన గొప్ప వ్యక్తి అని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చినా, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కూడా తాను చదువుకున్న విద్యతో ఎంతో ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించారని, ఆయన స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలని అన్నారు. విద్యకు ప్రత్యామ్నాయం లేదు అని అన్నారు. మన దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు మతాలు ఉన్నాయని, గొప్ప రాజ్యాంగాన్ని రచించడం అనేది, సమాజానికి మార్గదర్శనంగా రచించడం అనేది ఆయన పలు గ్రంథాలు, పుస్తకాలు చదివి ఎంతో జ్ఞానాన్ని సముపార్జించి ఒక అద్భుతమైన అత్యున్నత రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని, దిక్సూచిగా చిరకాలం రాజ్యాంగం నేటికీ ఎంతగానో మార్గదర్శకంగా ఉందని, అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి చెందిన వారు కారని అందరికీ చెందిన వారని తెలిపారు. మన ప్రభుత్వం గడచిన పది నెలల్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో సుమారు 160 పైన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 25 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గృహాల్లో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నిధులు 25 కోట్లు రూపాయలు సమీకరించి మంజూరు చేసి అత్యవసర మరమ్మత్తులు, త్రాగు నీరు కిచెన్ షెడ్స్, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ, ఫర్నిచర్ వాటిని రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన అద్భుత %ా%4 కార్యక్రమం ద్వారా టాప్ లో ఉన్న 10 శాతం మంది అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుదలకు సహకారం అందించడం గొప్ప కార్యక్రమం అని, మన జిల్లాలో %ా%4 కాన్సెప్ట్ కింద వీరిని గుర్తించడం జరిగిందనీ, అందరితో చర్చించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ నిధులు పక్క దారి పట్టకుండా చర్యలు చేపడుతున్నామని, భారత ప్రభుత్వ ఆదర్శ గ్రామ కార్యక్రమంలో రాష్ట్రంలోనే అధికంగా మన జిల్లాలో 175 గ్రామాలను రానున్న ఒక సంవత్సరాలలోపు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఇందులో కూడా ప్రతి ఒక్కరి సూచనలు సలహాలు, సహాయం చాల అవసరం అని అన్నారు. నరేగ కింద అన్ని గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ హ్యాబిటేషన్ లలో స్మశాన వాటికలకు స్థలాలు గుర్తించి ఏర్పాటు, అలాగే వాటికి దారి ఏర్పాటు 100 శాతం శ్యాచురేషన్ మోడ్ లో చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశానుసారం చేపడుతున్నామని అన్నారు. డీఎస్సీ కోచింగ్ ఎస్సీ ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా ఇవ్వడానికి

6లో



## ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందాలి

**వి కోట సీహెచ్‌సీ ని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి**

**అన్ని వసతుల ఏర్పాటు కు చర్యలు**

**మెరుగైన సేవలందించి మంచి పేరు తేవాలి**

**ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకరోత్స వంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



వి కోట ఏప్రిల్ 14 మనం న్యూస్: వి కోటలోని సీహెచ్‌సీ ఆసుపత్రి ని 30 పడకల నుంచి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయనున్నట్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకరోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఆయన ఘన స్వాగతం తెలియజేశారు. ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలను నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సభ్యులు ధీరజ్, సుకన్య, పద్మ నాభంలతో కలసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వి.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నమోదు అవుతున్న ఓపి ఆధారంగా ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రిని వంద పడకలకు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఈ ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని ఇక్కడి వైద్యులు మరియు సిబ్బందితోపాటు ప్రస్తుత కమిటీ సభ్యులు సమన్వయంతో మెరుగైన సేవలందించి మరింత మంచి పేరుని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా సేవలకు తగిన విధంగా సిబ్బంది నియామకం,ఆస్పత్రి ఆవరణలో తాగునీటి సౌకర్యం, పోస్టుమార్టం గది ఏర్పాటు తదితరులకు కృషి చేస్తామన్నారు. తదనంతరం ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశమై సమస్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

---

# సుప్రభాత సేవలో శ్రీవారిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి సతీమణి

**అన్నా లెజినోవా**







తిరుమల,ఏప్రిల్ 14,మనం న్యూస్:: కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టిటిడి అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం నుండి అఖిలాండం వద్దకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామిని దర్శించుకుని గాయత్రీ నిలయం అతిథిగృహం వసతి సముదాయం కు వెళ్లారు. ఏప్రిల్ 08వ తేదీన సింగపూర్ స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి తమ కుమారుడు మార్క్ శంకర్ సురక్షితంగా బయటపడడంతో శ్రీవారికి ముక్కులు చెల్లించుకునేందుకు ఆదివారం రాత్రి తిరుమలకు చేరుకున్న అన్నా లెజినోవా అన్యమతస్థురాలు కావడంతో ఆలయ సాంప్రదాయాలకు అనుగుణంగా వ్యవహరించారు. టిటిడి నియమాల ప్రకారం అన్యమతస్తులు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తే శ్రీవారిపై నమ్మకం ఉంది అంటూ తిరుమల తిరుపతి దేవస్థానానికి డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుంది. అందుకు అనుగుణంగా అన్న లెజినోవా ఆదివారం రాత్రి గాయత్రి నిలయం అతిథిగృహం వసతి సముదాయంలో టిటిడి అధికారులు ఇచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం భూ వరాహ స్వామిని దర్శించుకుని. పద్మావతి విచారణ కార్యాలయం సముదాయంలోని కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ముక్కుని తీర్చుకున్నారు.

**టిటిడి శ్రీ వెంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్ కు విరాళం అందజేసిన అన్న లెజినోవా**

తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్న లెజినోవా ల కుమారుడు మార్క్ శంకర్ పేరుతో ఒక పూట మధ్యాహ్నం అన్న ప్రసాదానికి అయ్యే ఖర్చు రూ. 17 లక్షల విరాళంగా అందజేశారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డిస్తూ వారితో పాటుగా కలసి సహపంక్తి భోజనం చేశారు.

### భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ

# 135వ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న గుంతూరు దళితులు

బంగారుపాలెం ఏప్రిల్ 14. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుంతూరు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ,135 జయంతి సందర్భంగా గుంతూరు గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. దళితవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక గుంతూరు గ్రామ పెద్దల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి, గజమాలవేసి, బాణాసంచా పేలుస్తూ, కోలాటలు చెక్కభజనల నడుమ బ్యాండు వాయిద్యాలతో ఘనంగా ప్రారంభించారు. స్థల దాత సీతారామ నాయుడు, విగ్రహ దాత పూతలపట్టుమణి ప్రత్యేక ఆహ్వానితులుగా, యూత్ సభ్యులు ఢిల్లీ బాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత పూతలపట్టు మణి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి జరుపుకోవడం ఒక పండుగ వాతావరణంలా గుంతూరులో నిర్వహించడం చాలా




ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న ప్రతి సంవత్సరం ఎలా జరుపుకుంటారో, అదేవిధంగా ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మనమందరం కలిసి జరుపుకోవాలని, అంబేద్కర్ అందరివాడు అని ఆయన తెలియజేశారు. లెక్చరర్ విజయభాస్కర్, టీచర్ రాము మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కూడా రాబోయే రోజుల్లో అంబేద్కర్ విగ్రహ జయంతిని జరుపుకోవాలని, గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం పెట్టే కార్యక్రమాలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే విగ్రహాల ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని వీరు తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడం పట్ల ప్రతి ఒక్క దళితుడు తలెత్తుకు తిరుగుతున్నామని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం ప్రతి ఒక్కటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వలన సాధ్యమైందని మరొకసారి గుర్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గుంతూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

**వారి చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**




తిరుపతి,ఏప్రిల్14,మనం న్యూస్:: భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పోలీస్ ప్రేరేడ్ గ్రౌండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. భీమ్ రావు అంబేద్కర్ గారు రాంజీ సక్పాల్, బీమా భాయ్ దంపతులకు 14వ సంతానంగా 1891 ఏప్రిల్ 14 న జన్మించారు. అయితే బాల్యం నుండే ఆయన సామాజిక వివక్షలను తీవ్రంగా ఎదుర్కొన్నాడు. ఎలాగైనా ఉన్నత చదువులు చదువుకుని సామాజిక వివక్షలను రూపుమాపాలనే దృఢ సంకల్పంతో బొంబాయి నందు మెట్రిక్యులేషన్ విద్యను అభ్యసించారు. బరోడా మహారాజు సాయాజీరావు గైక్వాడ్ ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయం నందు ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్డీ పట్టాను పొందారు. అనంతరం బరోడా మహారాజు గారి సంస్థానంలో మిలటరీ కార్యదర్శిగా ఉద్యోగం చేశారు. ఆ సమయంలో కూడా సైనికుల చేత సామాజిక వివక్షకు గురయ్యారు.

నా దేశంలో ఎలాగైనా అంటరానితనం, సామాజిక వివక్షత ను సమూలంగా రూపుమాపాలనే ఉద్దేశంతో 1931 సంవత్సరంలో గాంధీజీ గారిని కలుసుకొని, స్వాతంత్ర సంగ్రామంలో పాలుపంచుకుంటూ రౌండ్ టేబుల్ సమావేశాలకు భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ హాజరై, సామాజిక వివక్షత ల గురించి ప్రసంగించి బ్రిటిష్ ప్రభుత్వం చేత ప్రత్యేక హక్కులను పొందగలిగారు. స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలను అంబేద్కర్ గారికి అప్పటి భారత ప్రభుత్వం అప్పగించింది. రాజ్యాంగ రచనలు అత్యంత ప్రామాణికంగా రచిస్తూ, బడుగు బలహీన వర్గాల వారికి తగిన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక వివక్షతను రూపుమాపే ప్రయత్నం చేశారు. అలాగే స్వాతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా కూడా తన సేవలను భారత జాతి నిర్మాణం కోసం అందించారు. ఈ విధంగా ఆయన దేశానికి చేసిన ఘనమైన సేవలను జిల్లా ఎస్పీ స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు,చిరంజీవి డిఎస్పి హోం గార్డ్స్,చంద్రశేఖర్ %ణూఔ% డిఎస్పి గారు, ఆర్ ఐలు రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి శ్రీహరికృష్ణ,రాజు, రమణ,పుల్లన్న, ఎస్టీఎఫ్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

### ఎస్ వి వైద్య కళాశాలలో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

తిరుపతి,ఏప్రిల్14,మనం న్యూస్: ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్, రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి వీరి ఆధ్వర్యంలో ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు ఘనంగా భీమ్‌రావ్ అంబేద్కర్.. జయంతి నిర్వహించారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం.డా. బి ఆర్ .అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డా.అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది .ఈ సందర్భముగా ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై



అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించారాని కొనియాడారురాజ్యాంగ నిర్మాణంలోనే కాదు, దళిత సమాజ అభ్యున్నతిలోనూ అంబేద్కర్ పాత్ర అమోఘమైనది. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. చిన్ననాటి నుంచి తీవ్ర సామాజిక వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకున్నారని ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. భారత రత్న గ్రహీత, బడుగు బలహీనవర్గాల వారు ప్రేమగా 'బాబా సాహెబ్' అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి ఆదర్శం. ఆయన మాటలు పేదలు తమ హక్కుల కోసం తమ గళాన్ని వినిపించేలా ప్రేరేపిస్తాయి. ఆయన సూక్తులు ప్రజలు ధర్మం వైపు, న్యాయం వైపు నడిచేలా చేస్తాయని ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ సుబ్బారావు, గోవిందు, మురళి, రాజా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి.

వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 14: వెదురు కుప్పం మండల కేంద్రం లో భీమ్‌రావ్ అంబేద్కర్.. జయంతి నిర్వహించారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం.డా. బి ఆర్ .అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డా.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన వెదురు కుప్పం మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఈ సందర్భముగా ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించారాని



కొనియాడారురాజ్యాంగ నిర్మాణంలోనే కాదు, దళిత సమాజ అభ్యున్నతిలోనూ అంబేద్కర్ పాత్ర అమోఘమైనది. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. చిన్ననాటి నుంచి తీవ్ర సామాజిక వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకున్నారని ఈ సందర్భంగా జడ్పీసీ సభ్యులు సుకుమార్ తెలిపారు. భారత రత్న గ్రహీత, బడుగు బలహీనవర్గాల వారు ప్రేమగా 'బాబా సాహెబ్' అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి ఆదర్శం. ఆయన మాటలు పేదలు తమ హక్కుల కోసం తమ గళాన్ని వినిపించేలా ప్రేరేపిస్తాయి. ఆయన సూక్తులు ప్రజలు ధర్మం వైపు, న్యాయం వైపు నడిచేలా చేస్తాయని మండల పార్టీ అధ్యక్షులు పద్మనాభరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, మండల పార్టీ అధ్యక్షులు కామసాన్ని పద్మనాభరెడ్డి, జడ్పిటిసి సభ్యులు సుకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య, కో ఆప్షన్ నెంబర్ వెంకటేష్, యేసు రత్నం, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.

పీలేరుఏప్రిల్ 14 మనం న్యూస్.: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను పీలేరు అంబేద్కర్ సర్కిల్లో సోమవారం ఉదయం నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి చేసి అందరికీ పంచపెట్టి ఘన నివాళి అర్పించారు. ఆయన అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి అస్పృశ్యత నివారణకు భారత రాజ్యాంగంలో 17వ ఆర్టికల్ ను తెచ్చిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని. శాంతిచక్ర ఇంటర్నేషనల్ పీలేరు విశ్రాంత ఉద్యోగి పోతయ్య, విశ్రాంతడిఎస్పి చంద్రయ్య వెంకటేష్ ధరణి కుమార్ పూల శ్రీరాములుఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ స్వతంత్ర భారతావనికి మొట్టమొదటి న్యాయ శాఖామంత్రిరాజ్యాంగ రూపశిల్పి అని కొనియాడారు. మతం స్థానంలో సామాజిక చైతన్యం బోధించిన సంస్కర్త అని ఆయన జీవించినంత కాలము కులనిర్మూలన, సామాజిక సంస్కరణల కోసం అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది అని




కొనియాడారు. కులవ్యవస్థ ప్రగతికి అవరోధం అని గట్టిగా విశ్వసించారు. దళితుల సామజిక సమస్యలపై వారి జీవన స్థితిగతుల పై గళమెత్తిన మొట్టమొదటి నాయకుడు విభిన్న కులాలు,మతాలు, సంస్కృతుల సమ్మేళనం అయిన భారత్ లో భిన్నత్వంలో ఏకత్వం సాధించాలంటే లౌకిక తత్వమే శరణ్యమని అదే ప్రగతికి సోపానమని గట్టిగా నమ్మిన మహనీయుడు డా,, బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో,రమణ, దామోదరం,రాఘవేంద్ర రెడ్డప్ప,వెంకటయ్య, యర్రయ్య,బలరామ్ జయచంద్ర,.హరి, పూలపోతయ్య, రేగంటిసుధాకర్, రమణ,లక్ష్మీ నారాయణ , శివయ్య,పీలేరు డివిజన్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

కుప్పంఏప్రిల్ 14 మనం న్యూస్: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ నాగరాజు పుష్పాంజలి అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఆయన మాట్లాడాతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారతదేశ ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో భాగస్వాములవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




కుప్పం ఏప్రిల్ 14 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి చిదంబరం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించారని తెలియజేశారు. కుల మతాలతో సంబంధం లేకుండా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా రాజ్యాంగ రచన చేశారని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిస్వార్థానికి మరియు మానవత్వానికి నిలువుటద్దం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సి రాజ్యలక్ష్మి, అధ్యాపకులు ఎం శ్రీనివాసులు, జగదీష్, సి శ్రీనివాసులు, వెంకటాచలం, ఈశ్వర చారి, సోమశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా అంబేద్కర్ జయంతి

మనం న్యూస్ సదుం ఏప్రిల్ 14: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని స్థానిక అంబేద్కర్ భావనంలో సోమవారం రాజ్యాంగం నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమం మండలంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ప్రెసిడెంట్ మల్లెల గిరి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు



వేసి నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్ జోహార్ అంటూ నినాదలు చేసారు. అంతే కాకుండా రామాపురం, గుండ్లూరివారిపల్లి తోపాటు అన్ని ప్రభుత్వం కార్యాలయాల్లో జయంతి వేడుకలను జరుపుకొన్నారు ఈ సందర్బంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు అనంతరం అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేసారు ఈకార్యక్రమంలో ఎంపీపీ మాధవి, వైసీపీ సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, సర్పంచ్ ఉషారాణి, దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు లోకనాధం, తిరుమలేష్, శ్రీరాములు, శరత్, రామాంజలు, వెంకట రత్నం,కృష్ణయ్య,సీతాఫతి,చంద్ర, చిన్న రెడ్డెప్ప, రెడ్డెప్ప రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శివ రెడ్డి,రమణ పెద్ద సంఖ్యలో దళిత నాయకులు, స్థానికులు పాల్గొన్నారు

## నేటిబాలలు డాక్టర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: బలరాం

పీలేరు ఏప్రిల్ 14 మనం న్యూస్.: నేటి బాలలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయాలు ఆయన అడుగుజాడల్లో నడవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని స్థానిక సరోజినీ దేవి వీదిలో సోమవారం బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు బలరాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి బాలలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ నేటి బాలలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన ఆశయాలను ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రతిజ్ఞ చేయించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...





గుడిపాల. ఏప్రిల్ 14 మనం న్యూస్ మండల కేంద్రంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవ నాయుడు మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రమోహన్ శివకుమార్ కిట్టు బాలసుబ్రమణ్యం రవి నాయుడు అర్జున్ సురేష్ విల్సన్ చల్లా తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నివాళులు.. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నంబిక రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామ్ రాజ్ ఆనందబాబు కుమార్ పృద్వి తదితరులు పాల్గొన్నారు

## నేడు టిడిపిసర్వసభ్య సమావేశం.

పీలేరు ఏప్రిల్ 14 మనం న్యూస్: పీలేరు మండలం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని, పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు క్లస్టర్లు అభిమానులు హాజరుకావాలని ఒక ప్రకటనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## గార్గేయ మునీశ్వరుని మహా మంగళ హారతి



సోమల ఏప్రిల్14 మనం న్యూస్: సోమల మండలం పేటూరు పంచాయతీ దుర్గం కొండలలో వెలసిన కోరిన కోర్కెలు తీర్చే గార్గేయ మునీశ్వర స్వామి కి సోమవారం మహా మంగళ హారతి సమర్పించారు. సోమవారం పూజలలో భాగంగా అర్చకులు త్రివిక్రమరావు బాల వినయ్ కశ్యప్ లు తెల్లవారు జామున ఆలయ శుద్ధి నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలు పంచామృతాలతో అభిషేకం పూజలు చేశారు. వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. మహా మంగళ హారతి సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థం, ప్రసాదాలు విభూతి పంపిణీ చేశారు.

## వాడవాడలా సీతారాముల కళ్యాణాలు





సోమల ఏప్రిల్ 14 మనం న్యూస్: సోమలమండలంలో పలుచోట్ల సీతారాముల కళ్యాణాలను కన్నుల పండుగ నిర్వహించారు. వాస్తవానికి శనివారం రాత్రి కళ్యాణోత్సవాల నిర్వహించడానికి మండలంలోని రామాలయాలన్నీ సిద్ధం చేశారు. అయితే మండల వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ క్రమంలో అన్నిచోట్ల ఈ కార్యక్రమాలు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి వేలాదిమంది భక్తుల నడుమ అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ప్రధానంగా పత్ర పల్లె గన్నవారిపల్లె సోమల దాసరి వారి పల్లె చోట్ల భక్తుల తాకిడి నెలకొన్నది. ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## శ్రీరాముని.సేవలో ఎంఎల్ఏ



(చిత్తూరు,ఏప్రిల్13,మనం న్యూస్):-చిత్తూరులోని శ్రీకొదండరామస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు.. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి పాల్గొన్నారు. ఊరేగింపుగా శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరమశివుని సేవలు జడ్పీ చైర్మన్ గోవిందప్ప గారి శ్రీనివాసులు



అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాసులు. చౌడేపల్లి ఏప్రిల్ 14 మనం న్యూస్: స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయాన్ని జడ్పీ చైర్మన్ గోవిందప్ప గారి శ్రీనివాసులు సోమవారం సందర్శించారు ఆయనను ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు శివకుమార్ మహేష్ లు సాదరంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు అదేవిధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాజులరామ్మూర్తి జడ్పిటిసి దామోదర్ రాజు ఎంపీడీవో లీల మాధవి ఎంపిటిసి శ్రీరాములు రఘు రమేష్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి చౌడేపల్లి నడివీధి గంగ జాతర.



చౌడేపల్లి ఏప్రిల్ 14 మనం న్యూస్: చౌడేపల్లి నడివీధి గంగ జాతరను ఈనెల 15 16 తేదీలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతరను ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించేలా నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు కుమ్మరి వీధిలో అమ్మవారి ఉత్సవ మూర్తిని తయారు చేసేందుకు ప్రత్యేకించి స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు పట్టణం నుంచి పొరుగు ప్రాంతాలకు వెళ్లిన వారందరూ చేరుకోవడంతో చౌడేపల్లిలో పండగ వాతావరణం నెలకొంది

## అన్నదానం మహాదానం

రాయచోటి, ఏప్రిల్ 14,మనం న్యూస్. అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానమని మేడా పవన్ కుమార్ అన్నారు మేడా జయలక్ష్మి మేడా పవన్ కుమార్ దంపతుల పెద్ద కుమారుడు మేడా మోక్షదీర్ జన్మదినం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి గాంధీ బజారు లో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తరువాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని నిరుపేదలకుఅన్న వితరణ చెయ్యటం ఆనందంగా ఉందని అన్నవితరణ ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి కి నివాళులు.



కలికిరి ఏప్రిల్ 14 మనం న్యూస్ :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పీలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పట్టణంలోని అమరనాథరెడ్డి కాలనీ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రులు బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భారతదేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం పరిడవిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హైదర్ వల్లి, సిద్దయ్య ,పవన్ నౌతజ్ మహ్మద్ రఫీ అస్లామ్ యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అద్భుతం ఆచరిద్దాం

**టిడిపి బీసీ నాయకులు**





తిరుపతి ఏప్రిల్ 14 మనం న్యూస్ : అంబేద్కర్ ఆశయాలు అద్భుతమని వాటిని ఆచరిద్దామని టిడిపి బీసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం మరియు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ లు ఉన్నారు . భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అద్భుతమని తాను రాజ్యాంగంలో పొందుపరిచిన బీసీ కులాలకు అలాగే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం లో రిజర్వేషన్లను కల్పిస్తూ రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ఆశయాలకు చట్టసభలలో సముచిత స్థానం కలగాలన్న ఉద్దేశంతో కులాల కార్పొరేషన్లు ఆ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి తద్వారా ఆర్థికంగా అన్ని వెనుకబడిన కులాల వారు అభివృద్ధి చెందాలన్నా రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించారని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని బడుగు బలహీనులు బలవంతులుగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు . అంబేద్కర్ వేషధారణలో ఉన్న వ్యక్తితో చర్చించారు . స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 134 అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ టిడిపి బీసీ నాయకులు జగన్నాథం లతో సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ బండ్ల సోమేశ్వర్, పాకాల కృష్ణమూర్తి పాల్గొన్నారు .

# కురబలకోట మండలంలో సుభాష్ రెడ్డి ఓ చరిత్ర..!!

**ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశారు**
**రేగడలో ఘనంగా సంస్మరణ కార్యక్రమం**





కురబలకోట, ఏప్రిల్ 14, మనం న్యూస్ : కురబలకోట మండలంలో ఎల్. సుభాష్ రెడ్డి ఓ చరిత్ర యని మండల జడ్పీటీసీగా, ఎంపీపీగా అయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి.. మరుపురానివని ఆంగళ్లు మల్లయ్యకొండ ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి, సీనియర్ టిడిపి నాయకులు ముదివేడు వైజి. రమణ కొనియాడారు. సుభాష్ రెడ్డి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. జంగావారిపల్లె వద్ద రేగడ వ్యవసాయ క్షేత్రంలో పెద్ద ఎత్తున సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి కుమారుడు ఎల్. సందీప్ రెడ్డి కుటుంబీకులు, బంధుమిత్రులతో కలసి తండ్రి సుభాష్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాకర్ల కృష్ణమూర్తి, ముదివేడు వైజీ రమణ మాట్లాడుతూ సుభాష్ రెడ్డి మండలానికి చేసిన సేవలు మరుపురానివన్నారు. ఆయన పెద్ద కుటుంబానికి చెందిన వారైనప్పటికీ సామాన్యులతో సైతం కలిసి మెలిసి మసలుకునే వారన్నారు. చిన్న పెద్ద బేధ భావం లేకుండా అందరిని ప్రేమగా పలకరించేవారన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిదన్నారు. మండలంలో అయన ఓ చరిత్రగా నిలిచారన్నారు. తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశాడన్నారు. మనసున్న మంచి మనిషిగా ఆయన పేరు తెచ్చుకున్నారన్నారు. భూదాతలను ఒప్పించి జంగావారిపల్లెలో ఇప్పుడున్న మండల కార్యాలయాలు ఆయన చలవేనన్నారు. సాయం కోరి వచ్చినవారిని ఆదరించాడన్నారు. సుభాష్ రెడ్డిని మండలం ఎప్పటికీ మరువలేదన్నారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో పరిసర ప్రాంతాల పల్లెలు ఇప్పుడే కాదు ఏళ్లుగా ఉపాధి హామీ పొందుతున్నారన్నారు. జడ్పీటీసిగా, ఎంపీపీగా మరో వైపు పెద్ద మనిషిగా, ఇంకో వైపు జనం మెచ్చిన నాయకుడిగా ఆయన చేసిన సేవలను తలచుకున్నారు. ఏళ్లుగా మండలానికి పెద్ద తలకాయలా వ్యవహరించిన ఆయన మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సుభాష్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించాలని ఆయన కుమారుడు ఎల్. సందీప్ రెడ్డిని పలువురు కోరారు. పెద్ద ఎత్తున భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. పల్లెలు కదిలి వచ్చాయి. ఈ సందర్భంగా సుభా ష్ రెడ్డికి ఇష్టమైన జాగీర్లు కార్యక్రమాన్ని వివిధ గ్రామాల జానపద కళాకారులు ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు

### ఘనంగా అర్చన విద్యాసంస్థల అధినేత

# డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాయచోటి, ఏప్రిల్ 14,మనం న్యూస్: విద్యార్థి నేతగా... డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి గారు1995లో కడప ఎస్ వి డిగ్రీ కళాశాల చైర్మన్ గా 1996-1998 లో తిరుపతి ఎస్ వి యూనివర్సిటీ క్యాంపస్ ఏ ఐ ఎస్ ఎఫ్ అధ్యక్షుడుగా అందించిన పోరాటాలు విద్యార్థులకు విద్యార్థి నేతగా ఒక మార్గదర్శి ఒక స్ఫూర్తి1999 నుంచి ప్రజా సేవ లక్ష్యంగా.. రాయచోటి మున్సిపాలిటీ లో కౌన్సిలర్ గా కొనసాగుతూ ఒక సారి వారి సతీమణి కౌన్సిలర్ గా అయ్యారు.నిత్యం ప్రజా సేవలో తరిస్తూ ప్రజల కష్ట,సుఖాలలో పాలు పంచుకుంటున్నారు ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జె ఏ సి కన్వీనర్ గా కొనసాగుతూ సమస్యల ను గౌరవముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తరచూ తీసుకెలుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు2001 నుంచి విద్యా కుసుమాలు వెదజల్లుతూ.. రాయచోటిలో అర్చన విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు అలాగే కడప, చిత్తూరు ప్రాంతాలలో విద్యాసంస్థలను నెలకొల్పారు.సేవామూర్తిగా...కరోనా సమయంలో రాయచోటి ప్రాంతలో తన శక్తిమేరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తోడుగా నిలబడ్డ సేవా తత్పరుడు మదన మోహన్ రెడ్డి. ఇటీవల కాలంలో రాయచోటి పట్టణంలో లక్ష్మీ వృద్ధాశ్రమం ను ఏర్పాటు చేసి వృద్ధులు, అనాధలకు ఉచితంగా సేవలు అందిస్తున్న మానవతా మూర్తి. కింద స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి మదన మోహన్ రెడ్డి అంటే ఒక వ్యక్తి కాదు..ఒక వ్యవస్థ అనే విధంగా ఎదిగారు..ఎంత ఎదిగినా ఒదిగి వుండే మన మదన మోహన్ రెడ్డి గారు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని...అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో,సుఖ శాంతులతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు.

**ఘనంగా జన్మదిన వేడుకలు...**

నేడు సోమవారం ఉదయం రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరం సమీపంలోని అర్చన విద్యాసంస్థల యందు విద్యార్థులు, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, ఉపాధ్యాయేతర బృందం, ప్రజలచే మదన మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

**శుభాకాంక్షలు తెలిపిన అబ్బవరం యూత్...**

మదన మోహన్ రెడ్డి అబ్బవరం గ్రామ యువత జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

### భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

# రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు బహుముఖ ప్రజ్ఞాశాలి

**జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**

**రాయచోటిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు....**






రాయచోటి, ఏప్రిల్ 14,మనం న్యూస్: భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి మాసాపేట లోని సాయి శుభ కళ్యాణ మండపం లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మాండవ్య నది బ్రిడ్జి మీద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో ముందుగా... జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు తదితరులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్... రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు అంబేద్కర్ ఒక గొప్ప రచయిత అనర్గళంగా మాట్లాడగలిగే ఒక వక్త, ఒక తత్వవేత్త స్త్రీల హక్కుల కోసం పోరాడిన స్త్రీవాది గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు అంబేద్కర్ పేరు వినగానే మనకు గుర్తుకొచ్చేది రాజ్యాంగమని, సుమారు రెండు సంవత్సరాల 11 నెలల సమయం తీసుకుని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నామని, 1950 జనవరి 26 నుండి మన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమంగా అమలయ్యే రాజ్యాంగం అని పేర్కొన్నారు. 1940 నుండి ఎన్నో దేశాలు స్వాతంత్రం పొంది రాజ్యాంగాలను రూపొందించుకున్నప్పటికీ వారి రాజ్యాంగాలు సరిగా అమలు అవ్వలేదని, మన భారతదేశ రాజ్యాంగం అద్భుతంగా అమలు అవడానికి ముఖ్య కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో సాంఘిక దురాచారమైన అంటరానితనానికి వ్యతిరేకంగా మెహర్ సత్యాగ్రహాన్ని ప్రారంభించి విజయవంతం అయ్యారని పేర్కొన్నారు దళితులు మరియు వెనుకబడిన వర్గాల వారిపట్ల చూపించే అంటరానితనానికి చెలించిపోయి రాజ్యాంగంలో వారి హక్కులను కాపాడేందుకు ఎన్నో అంశాలు చేకూర్చాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. 1947 వరకు అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలలో స్త్రీలకు పురుషులతో సమాన హక్కులు కల్పించలేదని అంబేద్కర్ రాజ్యాంగం లో స్త్రీలకు సమాన హక్కులు కల్పిస్తూ ఓటు వేసే హక్కును కల్పించారని పేర్కొన్నారు. విద్యతోనే సమానత్వాన్ని సాధించగలమని ఆయన ఎన్నో సంవత్సరాల క్రితమే పేర్కొన్నారన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో ఆయన పీహెచ్డీ పట్టా పొందాలని భారత దేశ రిజర్వ్ బ్యాంక్ ను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అన్నారు. ప్రస్తుతం ఝార?ండ్ లోని దామోదర్ ప్రాజెక్టు, హిరాకుడ్ డ్యామ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించి భారతదేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికారన్నారు. దామోదర్ ప్రాజెక్టు మరియు హిరాకుడ్ డ్యాం ప్రాజెక్టుల వల్లనే బీహార్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఒక మాటలో చెప్పాలంటే ఆయన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. డిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాలలో పెద్ద చదువులు చదివి చదివినప్పటికీ అంటరాని స్థలానికి గురయ్యారన్నారు. మహాత్మా గాంధీతో పోరాడి బలహీన వర్గాలకు పూనా అగ్రిమెంట్ ద్వారా రిజర్వేషన్ సాధించగలిగారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాడి సాధించిన రిజర్వేషన్లు లేకపోతే బలహీన వర్గాలకు న్యాయం జరిగేది కాదని పేర్కొన్నారు. ఆయన బుద్ధిజాన్ని స్వీకరించి ప్రజలలో సమానత్వాన్ని పెంపొందించేలా చేసేందుకు కృషి చేశారు. కుల వివక్ష పూర్తిగా పోలేదని కుల వివక్షను పూర్తిగా రూపుమాపాలని దానికి అందరం కృషి చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ను కీర్తించుకోవడం మాత్రమే కాదు సమాజంలోని కుల వివక్షను పూర్తిగా రూపు మాపినప్పుడే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి



చౌడేపల్లి మండలం పందిలిపల్లి పంచాయతీ చుక్క వారి పల్లి. గ్రామంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని గజమాలతో ఆయన ఫోటోను అలంకరించి కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం రఘు ఎస్ సతీష్ ఏ మురళి అక్షిత. ఆదినారాయణ. విద్యాసాగర్. వెంకటరమణ మాదేశ్. గ్రామంలోని దళిత కుటుంబాలు పాల్గొన్నాయి.

## పాస్ ఫోటో దొరికినట్లైతే ఆచూకీ తెలపండి. చిత్తూరు



బంగారుపాలెం ఏప్రిల్ 14. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం టేకుమంద గ్రామానికి చెందిన గాండ్ల దొరస్వామి 12:04:2025 వ తేదీ శనివారం తన పాస్ ఫోటో నెంబర్ %%4362940 గల ఇండియన్ పాస్ ఫోటో తన దగ్గర పెట్టుకుని చిత్తూరు పోవుటకు బంగారుపాళ్యం బస్టాండ్ నందు బస్సు కోసం వెయిట్ చేస్తుండగా దారి పోయినట్లు గాండ్ల దొరస్వామి శెట్టి (తండ్రి) సుబ్రహ్మణ్యం శెట్టి తెలిపారు. రెండు రోజులుగా ఎక్కడ వెతికినా కనబడకపోవడంతో ఎవరికైనా కనబడితే 8008271148 నెంబర్ కు తెలియజేయాలని సోమవారం పత్రిక ముఖంగా తెలిపారు. ఒరిజినల్ తన పాస్ ఫోటోను అందజేసిన వారికి తగిన పారితోషకం అందజేస్తానని దొరస్వామి శెట్టి తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి,
### కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ ,ఎఫ్ ఆర్ టి ఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ



తిరుపతి జిల్లా : ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ కమిటీ మరియు జాతీయ అధ్యక్షులు పి.చంద్రమోహన్ సూచన మేరకు, ఆశాఖ నేషనల్ జాయింట్ సెక్రెటరీ కె.అజయ్ ప్రసన్న కుమార్ అతిథిగా విచ్చేసి తిరుపతిలో దొడ్డపురం వీదిలోని ఫోరం ఫర్ ఆర్టీఐ జోనల్ ఆఫీస్ లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఆర్థిక నిపుణుడు,సీనియర్ లాయర్, భారత రత్న,భారత రాజ్యాంగ సృష్టి కర్త కీ.శ్రే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఎనలేని సేవలు మన భారత దేశ ప్రజలకు అందించి అందరి మనసుల్లో చిరస్థాయిగా ఇప్పటికీ నిలిచిపోయారు అని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఎఫ్ ఆర్ టి ఐ నాయకులు,వక్తలు ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ అధికార ప్రతినిధి డాక్టర్ కరాటే చంద్ర శేఖర్,జనరల్ సెక్రటరీ వెంకట్,జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు జి.సూర్య కుమారి, కడప జిల్లా అధ్యక్షులు ఎం.తిరుమల రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రాయ్,ఎంప్లాయి ప్రెసిడెంట్ గుణ శేఖర్, పట్టణ కమిటీ సెక్రటరీ వేణు గోపాల్,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు,పట్టణ సీనియర్ నాయకులు వేణు రాయల్ , బాబు రెడ్డి,రమణ గారు ,ఎఫ్ ఆర్ టీ ఐ ఆక్టివ్ మెంబెర్స్ తదితరులు అందరూ పాల్గొని జయప్రదం చేశారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి
### ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు



తిరుపతి, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు కోరారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో వివక్షను నిర్మూలించేందుకు అంబేద్కర్ పోరాటం సాగించారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎపిసి) వై. లక్ష్మీనరసయ్య, పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణా రెడ్డి, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, మురళీ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కార్మికులకు దుస్తుల వితరణ**

ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ సిఎండి కె. సంతోష రావు చేతుల మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. జయరామ్, కోశాధికారి శంకరయ్య, లైజన్ ఆఫీసర్ పి. మురళి, తిరుపతి సర్కిల్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీపురంలో ఘనంగా
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.



రామచంద్రపురం: భారత రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యులు, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి కోరారు. సోమవారం ఆర్ సి పురం లోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి జనార్దన్ చౌదరి, ముద్దు కృష్ణారెడ్డి, కోరా హరి, చెరుకూరి రవి , వైఎస్సార్సీపీ పార్టీ నుండి మండల పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నెల్లేపల్లి వెంకటేష్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిళ్ళ గిరినాయుడు కే గిరిధర్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, చేకూరి వెంకట ప్రసాద్, గోపి చౌదరి, బాబయ్య, మురళి, వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళి.
### మాజీ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్ .బత్తెయ్య నాయుడు.



శ్రీకాళహస్తి మనం న్యూస్ ఏప్రిల్ 14 :ఆర్టీసీ బస్టాండ్ కూడాలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు డాక్టర్ బత్తయ్య నాయుడు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా దళిత బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించారు. తద్వారా ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లను తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు. రాజ్యాంగ నిర్మాణ కమిటీ లో కీలక పాత్ర వహించి అనేక విధాలుగా ఆయన అభిప్రాయాలను పేద, బడుగు, బలహీన వర్గాలకు అనుగుణంగా రాజ్యాంగంలో



## చౌడేపల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



చౌడేపల్లి ఏప్రిల్ 14 మనం న్యూస్.: చౌడేపల్లి మండలంలో వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి నివాళు లర్పించారు అదేవిధంగా మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు ఉచిత అన్నదాన శిబిరము ఎస్సై నాగేశ్వరరావు చే కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు వీటితోపాటు సిపిఎం నాయకుడు డాక్టర్ చంద్ర బాలసముద్రం కృష్ణమూర్తి బస్టాండ్ సేకర తులసి వాసు దేవదానం తదితరులచే అంబేద్కర్ చిత్రపటాన్ని పట్టణంలో ఊరేగించారు ఉన్నత పాఠశాలలో సభ అన్నదాన శిబిరాన్ని నిర్వహించారు మాల మహానాడు నాయకులు శివకుమార్ కొత్తపల్లి మనీ అశోక కూనపర్తి ఈశ్వర్ కృపామని రాము రెడ్డి ప్రసాద్ సురేష్ ముకుంద కూనపర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
### క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 14 మనం న్యూస్: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ, క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ పిలుపునిచ్చారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతిని చిన్నగొట్టిగల్లు మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానాన్ని కల్పించారని అన్నారు. రాజ్యాంగంలో మహిళా బిల్లును ప్రవేశ పెట్టడం వలనే నేడు శాసనసభలో మహిళలకు సముచిత స్థానం కలిగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు ఐక్యమత్యంతోనే రాజ్యాధికారం సాధించాలని అన్నారు. దళిత నాయకుడు మల్లికార్జున మాట్లాడుతూ దళితులు సామాజికంగానూ ఆర్థికంగానూ రాజకీయంగాను అభివృద్ధిని సాధించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందన్నారు. పేద వర్గాల వారైన దళితులు బడుగు బలహీన వర్గాల వారి పిల్లలు విద్యను సాధించాలని అన్నారు. విద్యను సాధించిన పడే సమాజంలో ఉన్న అసమానతలు తొలగుతాయని అన్నారు. గుంతాటి మురళి మాట్లాడుతూ దళిత వర్గాలు ఐక్యమత్యంతోనే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గౌరవ ప్రధంగా ఆరాధించబడుతున్న డా. బి ఆర్ అంబేద్కర్,చిన్నగొట్టిగల్లు మండలంలో అంబేద్కర్ విగ్రహం లేకపోవడం శోచనీయం అన్నారు. అందుకోసం మేధావులు, ప్రభుత్వాలు, అంబేద్కర్ వాదులు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు,యం ఆర్ పి ఎస్ నాయకులు,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.
### 200 ల మందికి అన్నదానం చేసిన కస్తూరయ్య



తొట్టంబేడు మనం న్యూస్ ఏప్రిల్ 14 :అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు తొట్టంబేడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి తాహసిల్దార్ మధుసూదన్ రావు చేతుల మీదుగా గజ మాల వేసి అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ సృష్టికర్త గురించి కొనియాడారు. గాలి చలపతి నాయుడు ఆదేశాల మేరకు అంబేద్కర్ జన్మదిన వేడుకలను కనీవిని ఎరుగని రీతిలో మండల కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దళిత నాయకుడు టిడిపి యువత కస్తూరయ్య, ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని రెండువందల మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన జయంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు నేనున్నానంటూ వారికి చట్టాలను నేర్పించిన దేవుని జన్మదిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, దళిత నాయకులు నెత్తం.హరిబాబు, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ కోట.చంద్రశేఖర్, కారాకొల్లు రమేష్ ,కొన్నలి.రమేష్,టిడిపి మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మండలాధికారులు సురేంద్రనాథ్,రవి,మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రాజంపేట, ఏప్రిల్ 14,మనం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత 134వ జయంతి వేడుకలను ఈరోజు రాజంపేటలో బిజెపి నాయకులు – ఘనంగా ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుకుంట రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నమయ్య జిల్లా బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్లు హాజరయ్యారు ముం దుగా ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పుష్పాం జలు ఘటించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి సమ సమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని లిఖించిన వ్యక్తి సమ సమాజ స్థాపకుడు రాజ్యాంగ నిర్మాతగా సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆశయాలను నమ్ముతూ అందరికీ సమాన హక్కులు అవకాశాలు అందే సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోగరాజు రమణయ్య బిజెపి మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి తోట ధీరజ్ పట్టణ అధ్యక్షులు వివి రమణ మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణ, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉ పాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత తోట నగేష్,బిజెపి జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల్లో అనవసర గొడవలు పడి రౌడీ షీటర్లు కావద్దు
### సీఐ కత్తి శ్రీనివాసులు

చిత్తూరు/ బంగారు పాల్యం. ఏప్రిల్ 14. మనం న్యూస్: బంగారుపాలెం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మండల పరిధిలోని రౌడీ షీటర్లకు శ్రీ కత్తి శ్రీనివాసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రౌడీషీటర్లుగా ఉన్నప్పటికీ ఇకపై మీలో మార్పు రావాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని గ్రామాల్లో అనవసర గొడవలకు వెళ్లరాదని సీఐ కత్తి శ్రీనివాసులు రౌడీ షీటర్లను ఉద్దేశించి తెలిపారు. యువకులు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిచో మీ భవిష్యత్తు నాశనం చేసుకోరాదని రౌడీ షీటర్లుగా మారవద్దని, మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయిలో వెళ్లడం మీకు ఎంతో మంచిదని సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ దావూద్ భాయ్, కానిస్టేబుల్ అస్గర్, వేదవతి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## కడా కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక కార్యక్రమంలో కడాపిడి వికాస్ మర్మత్



కుప్పం ఏప్రిల్ 14 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిభారతరత్న, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా సోమవారం కుప్పం కడ కార్యాలయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## భారతదేశ కీర్తి బావుటం బాబాసాహెబ్



పుంగనూరు ఏప్రిల్ 14 మనం న్యూస్: భారతదేశ కీర్తి కిరీటం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జనసేన నేత ఎన్. వేణుగోపాల్ రెడ్డి కీర్తించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి అంజలి ఘటించారు. ప్రపంచ దేశాలలో భారత దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు ఏడు దశాబ్దాల క్రితం డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన పాపా గారి శివాజీ రావు
### పార్థివ దేహానికి పూలమాలవేసి వాళ్ళ అర్పించిన మాజీ ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి మనం న్యూస్ ఏప్రిల్ 14 :శ్రీకాళహస్తి పిచ్చాట్టూరు రోడ్డు నందు పాపగారి శివాజీ రావు అనారోగ్యంతో మరణించినారు. పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, స్వర్ణ మూర్తి, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్,మాజీ కౌన్సిలర్ కంట ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జంబువారి పల్లి పంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.





బంగారుపాలెం ఏప్రిల్ 14. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం జంబు వారి పల్లి దళిత వాడలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో గ్రామస్తులు యువకులు కలిసి హోరెత్తించారు. అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి పూల వర్షం కురిపించారు.మాజీ మార్కెట్ చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి, ఆదర్శ రైతు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసిన విధంగా ప్రతి ఒక్క పేదవాడు ముందుకు రావాలని, యువత విద్యను బాగా అభ్యసించి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. తదుపరి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జంబు వారి పల్లి బాబు రెడ్డి, ఆర్టీసీ బాబు, రవి,చిన్న, సోము , చిట్టిబాబు, చంద్రయ్య, తదితర గ్రామస్తులు మహిళలు చిన్నపిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరూ ఐకమత్యంతో అంబేద్కర్ జయంతి
### చిత్రపటం ముందు కేక్ కట్ చేసిన మల్లారపు సోదరుల బృందం



తిరుపతి ఏప్రిల్ 14 మనం న్యూస్ : అందరూ ఐకమత్యంతో ఆనందంగా అంబేద్కర్ జయంతిని జరుపుకున్నామని మల్లారపు బ్రదర్స్ మాజీ ఎంపీటీసీ వెంకటరమణ ,వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం వాసు ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం మల్లారపు మల్లవరం పంచాయతీ లో అక్కడి ప్రజలందరూ ఐకమత్యంతో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీటీసీ ఎం వెంకటరమణ వైఎస్సార్ సీపీ ఎస్సి సెల్ విభాగ జిల్లా అధ్యక్షులు మల్లారపు వాసు సోదరులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని అనంతరం మిత్ర బృందం అందరికీ పంచిపెట్టారు . మల్లవరం పంచాయతీ ప్రజలు అందరూ ఐకమత్యంతో ప్రతి ఏడాది కానీ అలాగే ప్రతి పనికి ఎలాంటి సమస్యలకైనా అందరూ కలిసిమెలిసి ఉంటామని అలాగే అంబేద్కర్ జయంతి కూడా కులమతాలు భేదాలు లేకుండా అందరూ ఐకమత్యంతో అంబేద్కర్ జయంతిని ఓ పండగల జరుపుకుంటామని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు వాసు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి , మొక్కల భారతి , సిద్ధారెడ్డి , బాలయ్య , వినాయక , దేవా , సూరి స్థానికులు పాల్గొన్నారు .

# "వరల్డ్ నాలెడ్జ్ డే" బాబాసాహెబ్ డాక్టర్ "బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు"



మదనపల్లి, ఏప్రిల్ 14, మనం న్యూస్: స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో బాబా సాహెబ్ 134 జయంతి వేడుకలు అతి వైభవంగా జరిగాయి. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడప బడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ అధ్యక్షతన సంస్థ కార్య నిర్వాహక సభ్యులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అయినటువంటి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు శ్రీమతి కవిత రాణి పట్నం గిరిజమ్మాల్ కృష్ణ చరణ్ మరియు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ గారు మాట్లాడుతూ ఈరోజు మనమంతా ఇంత సంతోషంగా అన్ని రకాల హక్కులు అనుభవిస్తూ జీవిస్తున్నామంటే అందుకు ఆద్యులు అంబేద్కర్ గారే...%శ్రీ% ఆయన ఆశయాలను మనము ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈరోజు ఈ సంస్థ నడుస్తున్నది పే బ్యాక్ టు ద సొసైటీ అనే బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో ఈ సంస్థ నడుస్తున్నదని తెలియజేశారు.

అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి విశ్వరత్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు... 64 శాస్త్రములలో ప్రావీణ్యం పొంది... కొలంబియా యూనివర్సిటీ నుంచి మొట్టమొదట డాక్టరేట్ సాధించిన విదేశీయుడు. "రూపీ అండ్ ఇట్స్ అరిజిన్" రాసి రిజర్వు బ్యాంకు స్థాపనకు శ్రీకారం చుట్టాడు. "డాక్టర్ ఆల్ సైన్స్" అనే డిగ్రీ ని సాధించిన 8 మందిలో ఈయన అగ్రగన్యుడు. జనరల్ సెక్రటరీ కవిత రాణి గారు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ..అనే కార్యక్రమంలో సమాజ సేవ కోసం పనిచేస్తున్నానని అన్నారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు మహిళలకు మరియు నిరాధారణకు గురైన ప్రతి ఒక్కరికి సేవ చేస్తున్నామని అన్నారు మా సంస్థ మనుగడ కోసం ఎంతోమంది కి పే బ్యాక్ టు ద సొసైటీ అనే కాన్సెప్ట్ తో పిల్లల విద్య వైద్యము మరియు ఇతర అవసరాల కోసం సహాయ సహకార అందిస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అంబేద్కర్ జయంతి సందర్భంగా హృదయపూర్వక నమస్సులు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారి సేవలు ఎప్పటికీ ఇలాగే మాకు ఉండాలని అన్నారు.పట్నం గిరిజన్ మాల్ కృష్ణ చరణ్ మరియు తదితర వ్యక్తులు మాట్లాడుతూ బాబాసాహెబ్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రసంగాలు మరియు అంబేద్కర్ గురించి పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వక్తల ప్రసంగాలతో పిల్లల ఆటపాటలతో వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది...

# పాఠశాలల రద్దును నిరసిస్తూ అంబేద్కర్ కు వినతి పత్రం



తిరుపతి,ఏప్రిల్ 14,మనం న్యూస్:రాష్ట్రంలో విద్యారంగాన్ని దెబ్బతీయడం, ప్రభుత్వ స్కూళ్లను మూసి వేయడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నాటి సాయంత్రం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి నిరసనను తెలియజేశారు. 117, 128 జీవోలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం రద్దు చేసినట్టు నటించి, దొడ్డి మార్గంలో మెమోను తెచ్చి విద్యారంగాన్ని నిలువులోతు గోతిలో పూడ్చేందుకు సిద్ధపడిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, తదితరులు తీవ్రస్థాయిలో విమర్శించారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్న చందంగా గత ప్రభుత్వ హయాంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యారంగం నేడు అంతకంటే ఎక్కువ సమస్యలను ఎదుర్కోవాల్సిన దౌర్భాగ్యకరమైన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన గురించి ఆంధ్ర రాష్ట్రమంతా ఉపన్యాసాలు చెబుతున్న కూటమి నేతలు ఆయన ఆశయాలకు విరుద్ధంగా ప్రభుత్వ రంగ స్కూళ్లను మూతకు సిద్ధపడటం దారుణమని తక్షణం ఈ వైఖరిని మానుకోవాలని కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున పాఠశాలల రద్దును నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం ద్వారా నిరసనను తెలియజేయాలని భావించామని అన్నారు. తిరుపతి జిల్లాలో 900 కు పైగా పాఠశాలలు మూసివేయబడుతున్న పరిస్థితి అన్యాయమని, దీనిని తక్షణం మానుకోవాలని, కలెక్టర్ నుంచి ఎంఈఓ వరకు ఇదే పనిపై పోటీలు పడి ఒత్తిడి తెస్తున్నారని, ఇది సమంజసమైంది కాదని తక్షణం ఈ వైఖరిని మానుకోకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా తల్లిదండ్రుల సహకారంతో, ప్రజల సహకారంతో చేపట్టాల్సి వస్తుందని ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి. సుబ్రహ్మణ్యం ఎస్ జయచంద్ర, వేణుగోపాల్, బాలాజీ, బుజ్జి, మోహన్ నాయుడు, యుటిఎఫ్ నేతలు దండు రామచంద్రయ్య, అవనిగడ్డ పద్మజ, మోహన్ బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి,

### కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ ,ఎఫ్ ఆర్ టి ఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ

శ్రీకాళహస్తి మనం న్యూస్ ఏప్రిల్ 14 :ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ కమిటీ మరియు జాతీయ అధ్యక్షులు పి.చంద్రమోహన్ సూచన మేరకు, ఆశాఖ నేషనల్ జాయింట్ సెక్రెటరీ కె.అజయ్ ప్రసన్న కుమార్ అతిథిగా విచ్చేసి తిరుపతిలో దొడ్డపురం వీదిలోని ఫోరం ఫర్ ఆర్టీఐ జోనల్ ఆఫీస్ లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఆర్థిక నిపుణుడు,సీనియర్ లాయర్, భారత రత్న,భారత రాజ్యంగ సృష్టి కర్త కీ.శ్రే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఎనలేని సేవలు మన భారత దేశ ప్రజలకు అందించి అందరి మనసుల్లో చిరస్థాయిగా ఇప్పటికీ నిలిచిపోయారు అని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఎఫ్ ఆర్ టి ఐ నాయకులు,వక్తలు ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ అధికార ప్రతినిధి డాక్టర్ కరాటే చంద్ర శేఖర్,జనరల్ సెక్రటరీ వెంకట్,జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు జి.సూర్య కుమారి, కడప జిల్లా అధ్యక్షులు ఎం.తిరుమల రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రాయ్,ఎంప్లాయి ప్రెసిడెంట్ గుణ శేఖర్, పట్టణ కమిటీ సెక్రటరీ వేణు గోపాల్,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు,పట్టణ సీనియర్ నాయకులు వేణు రాయల్ , బాబు రెడ్డి,రమణ ,ఎఫ్ ఆర్ టీ ఐ ఆక్టివ్ మెంబెర్స్ తదితరులు అందరూ పాల్గొని జయప్రదం చేశారు.

## జూనియర్ కాలేజీలో 203 ఫిజికల్ డెరెక్టర్ (జూనియర్ లెక్చరర్ ) పోస్టులు రద్దు.



మదనపల్లి, ఏప్రిల్ 14,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ కాలేజీల్లో 203 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను రద్దు చేయడం విద్యార్థుల శారీరక అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఈ నిర్ణయంపై వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇంటర్ విద్య డైరెక్టర్ నిర్ణయంపై సర్వత్రా ఆందోళన.విద్యార్థుల మనోవికాసానికి క్రీడలు దోహదపడతాయి. చదువుతో పాటు విద్యార్థి దశలో క్రీడలూ కీలకమే. ఇంత ప్రాముఖ్యత ఉన్న క్రీడలపై ఇంటర్ విద్యాశాఖ ధోరణి విమర్శలపాలవుతోంది. జూనియర్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను రద్దు చేస్తూ ఆ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం విద్యార్థుల శారీరక ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసింది. వ్యాయా మ ఉపాధ్యాయుల భవిష్యత్తును అగమ్యగోచరం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీడీ పోస్టులను రద్దు చేస్తూ విద్యా శాఖ డైరెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలిచ్చారు. ఈ మేరకు 203 మంది పీడీలను ఇతర సబ్జెక్టులకు బదలాయిస్తూ ఏప్రిల్ 3న ఉత్తర్వులు జారీ అయ్యా యి. నిజానికి గత 22 ఏళ్ల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులకు అర్హత ఉన్నా పదోన్నతులు చేపట్టలేదు. అంతేకాకుండా పీడీ పోస్టుల నియామకం కూడా చేపట్టకపోవడంతో రెండు దశాబ్దాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా పీడీ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కొన్నేళ్లుగా రాష్ట్రంలో 84 కొత్త జూనియర్ కళాశాలలకు రెగ్యుల ర్ అధ్యాపకులు లేకపోవడంతో కేవలం కాంట్రాక్టు అధ్యాపకులతో నెట్టుకొస్తున్నా రు. ప్రస్తుతం బదలాయించిన, సర్దుబాటు చేసిన పోస్టులను ఈ కళాశాలలకు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 455 పోస్టులకు గాను 214 పోస్టులు సర్దుబాటు చేయగా, 241 పోస్టులను బదలాయిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో పీడీ పోస్టుల రద్దుపై రాష్ట్రవ్యాప్తంగా వ్యాయామ ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధమైనట్లు సమాచారం.

**పదోన్నతులపై మాటే లేని పరిస్థితులు ::**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీడీ పోస్టులు ఇన్నేళ్లు ఎందుకు ఖాళీగా ఉన్నాయన్న విషయం చర్చనీయాంశంగా మారింది. వ్యాయామ ఉపాధ్యాయుల్లో సమన్వయలోపమే కారణమని తెలుస్తోంది. గతంలో పదోన్నతుల విషయంలో జడ్పీ, ప్రభుత్వ పాఠశాల ల పీఈటీలు సీనియారిటీ విషయం లో కోర్టుకు ఎక్కా రు. ఈ విషయం లో ప్రభుత్వం చొర వ చూపకపోవడం తో పదోన్నతులు నిలిచిపోయాయి. 1998 డీఎస్సీ నుంచి పీఈటీ నియామకాల్లో జడ్పీ, ప్రభుత్వ పాఠశాలలు అనే తేడా లేకుండా మెరిట్ ప్రాతిపదికన పోస్టులు భర్తీ చేశారు.

# టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు.

గత జూన్ నుండి టిటిడిలో అన్నప్రసాదం మరియు శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు మరియు వసతి, దళారులను కట్టడిచేయడం, టిటిడి ఐటీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టిటిడి ఐటీ విభాగంలో అనర్హుని ఐటీ జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రీయ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ.5 కోట్ల విలువైన కల్తీ సేంద్రీయ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ.25 కోట్ల వరకు దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజెస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్డ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాము రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టుబడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం,టీటీడీ డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు ఇన్-చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు

# టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

కూడా త్వరలో చేపట్టనున్నామని అన్నారు.1267 యూనిట్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లోన్, సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధికి లబ్ధిదారులకు పంపిణీకి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పలువురు సూచించిన విధంగా సివిల్ రైట్స్ డే నిర్వహణ మరింత మెరుగ్గా నిర్వహణకు చర్యలు చేపడతామని అన్నారు. గడచిన తొమ్మిది నెలల్లో సుమారు 4 సమావేశాలు నిర్వహించామని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో కంపెన్సేషన్ 90 శాతం అందించడం జరిగిందనీ, ఉద్యోగం కల్పన అనేవి ఎప్పటికప్పుడు చేపడుతున్నామని, 6 గురిలో నలుగురికి ఉద్యోగాలు కల్పించామని, మిగిలిన ఇద్దరికీ త్వరలో ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధి సమపాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున మనం ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారులు ఇంటి వద్దనే పెద్ద ఎత్తున పెంచిన మొత్తంతో పింఛన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఎలాంటి అవినీతికి తావు లేకుండా పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలోనే సుమారు 113 కోట్ల రూపాయల పైచిలుకు పంపిణీ చేస్తూన్నామని, దేశంలోనే ఎక్కువ మొత్తం పింఛన్లను మన రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందని అన్నారు. మండలాల్లో కమ్యూనిటీ భవనాలకు స్థలాల గుర్తింపు కోసం ఆర్డీఓ లకు, తహశీల్దార్లకు ఆదేశాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరం కలిసి పని చేద్దామని కోరారు.

**ఎంఎల్ఏ మాట్లాడుతూ**

డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా ఏర్పాట్లు చేసారని కొనియాడారు. గత ప్రభుత్వంలో సంక్షేమ వసతి గృహాలు నిర్లక్ష్యం చేయబడ్డాయని, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని, అవసరమైన అదనపు నిధులను సమీకరించి మన జిల్లా కలెక్టర్ గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు చర్యలు చేపట్టారని, కలెక్టర్ కు బడుగు బలహీనర్గాలపై ఎంతో మమకారం ఉందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ చేసిన మార్గదర్శనం, రాజ్యాంగం దిక్సూచిగా చిరకాలం గుర్తుంచుకోవాల్సినవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం కింద సుమారు 100 కోట్లు రూపాయలు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పనలో ఎస్సీ ఎస్టీ కాలనీలు, గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. డా.బిఆర్. బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని, జై భీం అని నినదించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి అంబేద్కర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్నారని, బడుగు బలహీనర్గాల సంక్షేమం అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

యాదవ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో మనం అందరం నడుచుకోవాలని, ఆయన ఆశయాలకు మనమందరం పునరంకితం అవుదాం అని పిలునిచ్చారు. ఎస్సీ ఎస్టీలు, బీసీ లు తదితర బడుగు బలహీనర్గాల సంక్షేమం కొరకు అంబేద్కర్ కృషి చేశారని, అంబేద్కర్ అందరివాడు అని పేర్కొన్నారు. పలు పెండింగ్ భవనాలను త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు.పరస రత్నం మాజీ మంత్రి, మాజీ ఎంఎల్ఏ, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, స్టేట్ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ స్రవంతి తదితరులు మాట్లాడుతూ డా. బిఆర్. అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయులు అని, భారత రాజ్యాంగం నిర్మాతగా దిక్సూచిగా మార్గదర్శనం చేశారని, అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టళ్ల మరమ్మత్తులకు పెద్ద ఎత్తున నిధులు సమీకరించి వాటిని మరమ్మత్తులు చేయించిన కలెక్టర్ స్ఫూర్తిదాయకులు అని కొనియాడారు. ఎస్సీ భవన్ ఏర్పాటు కొరకు పలువురు కోరారు. పలువురు సంఘాలు నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ మంచి సందేశం అందించారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు రక్తదాన శిబిరాన్ని అతిథులు ప్రారంభించారు. బ్లడ్ డొనేషన్ చేసిన పలువురికి సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, పలువురు విద్యా వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు





చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు గారి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మధ్యలో జన్మదిన కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య,నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, ఆర్కాట్ ముత్తు కమి వెంకటేశ్వర్లు,బాల్ శెట్టి విజయ్ శేఖర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, పీఎం చంద్ర, పులి రామచంద్రయ్య, పటాన్ ఫరీద్, పూడి రవి, ఫజల్, పసల సురేష్, ఆరిఫ్, బాబు, రామచంద్రయ్య, కమలాకర్, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



శాంతిపురం మండలం ఏప్రిల్ 14 మనం న్యూస్: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామాలలోని ప్రజలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల దళిత నాయకులు ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు,దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జై భీమ్,జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు.ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమ సమాజ స్థాపనకై దేశ ప్రజల కోసం భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్క పౌరుడు గుర్తుంచుకోవాలన్నారు.ఆ మహానుభావుని దేశ సేవను స్మరించుకుంటూ దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్,కంద స్వామి,కెనమాకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏవి జయరాం,గుంజార్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ విజయరామిరెడ్డి, ఆర్ ఎస్ మని,గోపాల్,రమేష్,గోవిందప్ప, బాల చంద్రబాబు, దేవరాజు మాదిగ,కృష్ణమూర్తి, కుమార్,వీరభద్రప్ప,మండల దళిత నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కి నివాళులు.



కలికిరి ఏప్రిల్ 14 మనం న్యూస్: కలికిరి మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ సి డబ్ల్యు ఏ మదనపల్లి డివిజన్ అధ్యక్షులు ఎంసివి రమణ ,ఏపీ అంబేద్కర్ యువజన సంఘం కలికిరి మండల అధ్యక్షులు జి శ్రీనివాసులు, ఎస్సీ డబ్ల్యూ ఏ కలికిరి మండల అధ్యక్షులు డి రవీంద్ర, ఎస్ సి డబ్ల్యూ ఏ సంఘం గౌరవ అధ్యక్షులు జీ. వెంకటరమణ టిడిపి మండల సీనియర్ నాయకులు ఆర్ మల్ రెడ్డి , ఎంపీడీవో భానుమూర్తి రావు, తాసిల్దార్ మహేశ్వరి బాయ్, ఏఎంసి మార్కెట్ చైర్మన్ జి మాలతి ,వేంపల్లి అబ్దుల్ ఖాదర్ , రెడ్ క్లాస్ సంస్థ అధ్యక్షులు దినకర బాబు, ఏపీ ఏ వై ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ , లాయర్ టి మూర్తి దినకర బాబు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలతో మన అందరి మనసులో ఉన్నారని అన్నారు, అంతే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఓ గొప్ప రాజ్యాంగాన్ని అందజేశారని అన్నారు, భారతదేశంలోని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మహిళలకు ఓటు హక్కును కల్పించిన మహా వ్యక్తి అని అన్నారు, అనంతరం క్రాస్ రోడ్ బీడీ కాలనీ దగ్గర నుండి అంబేద్కర్ చిత్రపటాన్ని ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపు చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు కే అగస్తీశ్వర్ ,ఎం వెంకటరమణ ,జి వెంకటరమణ, జె రాజేష్ ,డి శ్రీనివాసులు, రోజా రాణి దక్కా శ్రీనివాసులు, రెడ్డమ్మ, బి గోవింద్ ,జి గోపి ,పి గణేష్, రామకృష్ణ ,టీవీ రమణ ,జి హరి, ఇతర దళిత గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా ప్రస్థానంకు విరాళం అందించిన మంగాపురం భాస్కర్( నాగమణి).



చంద్రగిరి, ఏప్రిల్ 14 మనం న్యూస్ : చంద్రగిరి అభివృద్ధిలో భాగంగా చంద్రగిరి మహా ప్రస్థానంకు విరాళం రూ"25, 000/వేలు చెక్కను సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,నాగరాజ నాయుడు, మంగాపురం బాస్కర్ పాల్గొన్నారు.